విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 29 సెప్టెంబర్ 2025

# మన్‌కిబాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ

- ప్రధానమంత్రి మన్‌కీబాత్ ప్రత్యక్ష వీక్షణలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు
- మెడికల్ అడ్వాన్స్‌మెంట్‌పై స్పష్టమైన కట్టుబాటు ః రెండు సంవత్సరాల్లో అన్ని మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తాం
- మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం లేదు ః పేదలకు పూర్తి ఉచిత వైద్య సేవలను అందిస్తాం
- ప్రజల విశ్వాసంతో ముందుకు ః వైసీపీ వాళ్లని భూస్థాపితం చేస్తాం





అనంతపురం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురంలోని అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో, నాయకులతో, కార్యకర్తలతో, కలిసి వీక్షించారు..ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు, షహీద్ భగత్‌సింగ్ త్యాగస్ఫూర్తి, లతా మంగేష్కర్ గాన మాధుర్యం, గాంధీజయంతి సందర్భంలో ఖాదీ ప్రోత్సాహం, మహిళా సాధికారత విజయాలు, సముద్రయానంలో యువ మహిళా సాహసాలు, స్వచ్ఛ భారత్ ఉద్యమం, అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవా భావం వంటి అంశాలను ప్రస్తావించారు. తరువాత మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ:.. మోదీ మన్ కీ బాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ. భగత్‌సింగ్ వంటి మహనీయుల త్యాగస్ఫూర్తి మనకు మార్గదర్శి. ఖాదీకి మద్దతు, మహిళా సాధికారత, యువత సాహసాలు, శుభ్రత ఇవన్నీ ఆచరణలో పెడితేనే దేశం శక్తివంతమవుతుంది. ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించడం నాకు గర్వకారణం అని తెలిపారు. ప్రధానకార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైఎస్సార్సీపీ పార్టీ నేతలు మెడికల్ కాలేజీలపై చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం లేదు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానంలో మాత్రమే కొనసాగిస్తున్నాం. ఈ విధానంలో యాజమాన్యం పూర్తిగా ప్రభుత్వానిదే. పేదలకు వైద్యసేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పూర్తిగా ఉచితంగానే అందుతాయి. అంతేకాకుండా అత్యవసర మరియు ఖరీదైన చికిత్సలకు రూ.25 లక్షల వరకు ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. పేద విద్యార్థులకు వైద్య విద్యను సులభతరం చేసే దిశగా కూడా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. అని స్పష్టంచేశారు. అలాగే వైఎస్సార్సీపీ పార్టీ పాలనలోనే సెల్ఫ్-ఫైనాన్స్, మేనేజ్మెంట్ కోటా, ఎన్నారై కోటా విధానాలు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని గుర్తు చేస్తూ, ఇప్పుడుపబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ %లా% విధానంపై అసత్యాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. మేము అసెంబ్లీలో చర్చకు రావాలని పలుమార్లు పిలిచినా, జగన్మోహన్ రెడ్డి రాకుండా తప్పించుకున్నారు. మండలిలో కూడా చర్చ పెట్టినప్పుడు వారి సభ్యులు పాల్గొనకుండా పారిపోయారు. నిజాయితీగా ఎవరు ఉన్నారు, ప్రజల భవిష్యత్తు కోసం నిజంగా కష్టపడేవారు ఎవరో ప్రజలు బాగా అర్థం చేసుకుంటున్నారు అని మంత్రి గట్టిగా ధ్వజమెత్తారు. అంతేకాక, వైఎస్సార్సీపీ పార్టీ ప్రజల మధ్య అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఎక్కడికక్కడ దండయాత్రలు చేస్తూ, భయపెట్టే భాష వాడుతూ, ట్రాక్టర్లతో పంటలు తొక్కించడం, కార్లతో దాడులు చేయించడం, గ్రామాల్లో ప్రజలను బెదిరించడం వైఎస్సార్సీపీ పార్టీ సంస్కృతి. కానీ ఈ ప్రజలు ఎవరి బెదిరింపులకు లొంగే వారు కాదు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో వారిని 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు గుణపాఠం చెప్పారు. రాబోయే రోజుల్లో వారిని పూర్తిగా భూస్థాపితం చేస్తారు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధైర్యంగా ప్రకటించారు. ఆయన మరింతగా హామీ ఇస్తూ, మేము వచ్చే రెండు సంవత్సరాల్లో అన్ని మెడికల్ కాలేజీలను పూర్తి చేస్తాం. పేద విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందిస్తాం. పేద ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలు అందించేలా 25 లక్షల వరకు ఉచిత వైద్యసహాయం అందిస్తాం. వైద్యవృత్తి, వైద్య విద్య అనే ఈ క్లిష్ట రంగంలో నాణ్యతను కాపాడే దిశగా ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కఠినంగా కృషి చేస్తుంది. ప్రజల ఆశయాలను నెరవేర్చే పనులు మాత్రమే చేస్తుంది అని మంత్రి స్పష్టంగా చెప్పారు

## ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురం ఒకటావరోడ్డు నందు ఈరోజు కూటమి యమ్.యల్.ఏ.దగ్గుపాటి ఒకటావా రోడ్ శివాలయం నందు వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అనంతపురంలోని మొదటి రోడ్డులోని శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని రూ.4.50కోట్లతో పునర్నిర్మిస్తామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన సతీమణి శ్రీలక్ష్మితో కలసి కాశీ విశ్వేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరిని ఎంపిక చేశారు. మొత్తం 10 మంది సభ్యులతో కమిటీని ఎంపిక చేశారు. కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులుగా దొండ్లగు రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్, సోంపల్లి చరణ్ తేజ్, ఆదిశేషయ్య, రాధా, అనంత కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కిషోర్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో ఆలయ కమిటీని ఘనంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒక పండుగ వాతావరణంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగిందన్నారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగిన వెంటనే రూ.4.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 20శాతం దాతల సహకారం అవసరం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు 14వ సారి తిరుమలలో పట్టువస్త్రాలు సమర్పించారని.. ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి జిల్లా కేంద్రం, ముఖ్య పట్టణాల్లో టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయలు నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల దూపదీప నైవేద్యాలకు అందించే మొత్తాన్ని పెంచుతున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో చర్చిలు, మసీదులకు కూడా పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ ఛైర్మెన్ జె ఎల్ మురళీధర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, డైరెక్టర్లు చల్లా లక్ష్మీప్రసాద్, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, జనసేన నాయకుడు జయరాం రెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ జనబలం బాబా, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, టిడిపి నాయకులు సింగవరం రవి, రాయల్ మధు, దాడి శ్రీనివాస్ చౌదరి, నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, మణిరవి వాల్మీకి, దాడి మల్లికార్జున మహిళా నాయకురాలు వడ్డే భవాని, చరిత కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైసిపి పార్టీ శ్రేణులకు భరోసా కల్పించేందుకే డిజిటల్ బుక్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి

- కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోంది
- పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్రంగా సీరియస్
- అసెంబ్లీలో టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దారుణం
- రెడ్ బుక్ పాలన కు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఉరవకొండ, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి, ఆదివారం రోజున క్యాంపు కార్యాలయంలో డిజిటల్ బుక్ స్కానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పై విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలపై కూటమి ప్రభుత్వంలో అక్రమంగా బనయించిన కేసులపై భవిష్యత్తులో పూర్తి విచారణ చేపట్టడానికి డిజిటల్ బుక్ ను మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారని వైస్సార్ సీపీ పీఏసీ మెంబర్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తకు జరిగిన అన్యాయానికి న్యాయబద్ధమైన సమాధానం రాబోయే జగన్ 2.0 లో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ స్కానర్లలను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు సీపీ వీరన్న, పాటు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా నిలబడేందుకు డిజిటల్ బుక్ ను జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ ప్రతి ఒక్కరిని కాపాడుకుంటామన్నారు. రాష్ట్రంలో నేడు అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు టార్గెట్ గా పోలీసుల ద్వారా అనగదొక్కె ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎటు చూసినా అక్రమ నిర్బంధాలు, అరెస్టులు జరుగుతున్నాయన్నారు.సోషల్ మీడియా ఎవరైనా కామెంట్లు పెడితే వారి స్వేచ్ఛకు భంగం కలిగేలా కేసుల పేరుతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం. ఆఖరికి మీడియా స్వేచ్ఛ ను కూడా హరించే స్థాయిలో దుర్మార్గపు పాలన సాగుతోందని పేర్కొన్నారు. వీటిపై హైకోర్టు అనేక సార్లు చివాట్లు పెట్టినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని అన్నారు. పోలీసుల తీరుపై హైకోర్టు స్వయంగా ఒక కేసును సీబీఐ కి అప్పగించిందంటే ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఇక అసెంబ్లీలో బాలకృష్ణతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు జగన్ పట్ల చేసిన వ్యాఖ్యలను త్రీవంగా ఖండించారు. గతంలో చిరంజీవి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వద్దకు వచ్చి ఎంతో హుందాగా వ్యవహరించారని, దానిపై బాలకృష్ణ వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు. తమ నేతను, కార్యకర్తలను అవమానించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టప్రకారం అందరిని శిక్షిస్తామని మాజీ ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వైస్సార్సీపీ ప్రతి కార్యకర్త డిజిటల్ బుక్ ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీర్వాదం పొందిన తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



అనంతపురం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో మరియు పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఏడవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలు అమ్మవారి కృపతో ఈ సంవత్సరం సకాలంలో పంటలు పండి రైతాంగం ,వ్యాపారులు ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు

అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ గారి నేతృత్వంలో మరియు పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఏడవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో ఈరోజు ముఖ్యఅతిథిగా తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ జే.సీ.ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడ అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలుపుతూ రాష్ట్రంలోని ఏ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం మరియు సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడినవుతారు గత ఎన్నికల్లో అర్బన్ బ్యాంక్ విజయం ఒక మంచి ఇన్స్పిరేషన్ అంటూ , జాతీయ బ్యాంకులు , కార్పొరేట్ బ్యాంకులు ఎన్ని ఉన్నా అర్బన్ బ్యాంకు కు సాటి రావని , నీతి నిజాయితీ నిబద్ధత ఉన్న. చదువుకున్న వ్యక్తిని ఛైర్మన్ గా ఎన్నుకోవడం మరియు విద్యావంతులైన అనుభవజ్ఞులైన ,పాలకవర్గం వస్తే ఎలా ఉంటుందో అభివృద్ధి అనేది చేసి చూపించారని కితాబునిచ్చారు .వీరందరూ ప్రజలకు వీలైనంత ఇంకా ఎక్కువ సేవ చేయాలనీ తెలియజేశారు ,22000 కుటుంబాలకు లోనింగ్ చేయడం ఆషామాషీ కాదన్నారు , చెప్పులు కుట్టేవారినుంచి , తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసే వారికీ , కూరగాయల , పండ్ల వ్యాపారులకు , చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ రుణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారులనుంచి రక్షిస్తున్నారని అభినందిచారు , ఈ కార్యక్రమంలో బ్యాంకు సి ఇ ఓ విజయభాస్కర్ ,బ్రాంచ్ మేనేజర్లు ,మరియు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్ ,గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,వడ్డే వేంకటాద్రి ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మడకశిర వైయస్ఆర్ సర్కిల్ నందు "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమం



మడకశిర, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ .ఎల్ ఈరలకప్ప గారు ఆధ్వర్యంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి మడకశిర వైయస్ఆర్ సర్కిల్ నందు "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు వై. సి. గోవర్ధన్ రెడ్డిగారు,ఒక్కలిగా రాష్ట్ర విభాగం అధ్యక్షులు రంగేగౌడ్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరంగారెడ్డిగారు పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలో భాగంగా మొదటగా డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సమన్వయకర్త మరియు ముఖ్య నాయకులు మాట్లాడుతూ, పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా,కూటమి ప్రభుత్వం కార్యకర్తలపై బనాయిస్తున్న అక్రమ కేసులను, అన్యాయాలను డిజిటల్ బుక్ ద్వారా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని, పార్టీకోసం కష్టపడే కార్యకర్తకు జగనన్న అండగా ఉంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, మాజీ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్, ఇంటలెక్చుల్ వింగ్ అధ్యక్షులు శివానంద్, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, వాణిజ్య విభాగం అధ్యక్షులు సుధాకర్,

సర్పంచులు హారే సముద్రం సర్పంచ్ కరియన్న గౌడనహల్లి సర్పంచ్ హనుమంతరాయప్ప, మెలవాయి సర్పంచ్ రంగనాథ్, ఎంపీటిసి రాము, సీనియర్ నాయకులు కళ్ళుమరి శ్రీరాములు, ,పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మధు, పట్టణ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ రెడ్డి సెక్రటరీ అంజలి, పట్టణ జనరల్ సెక్రెటరీ ఓం కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నాగేష్, పట్టణ సెక్రెటరీ రఘునందన్, కో ఆప్షన్ మెంబెర్ పక్రుదిన్, సెక్రటరీ, వెంకటేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ధను,

సీనియర్ నాయకులు జిల్లెడగుంట మంజునాథ్, రుద్రప్ప, అరే సముద్రం లక్ష్మీనారాయణ గౌడనహల్లి అధ్యక్షులు కిషోర్, బుల్లసముద్రం పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి, రైతు అధ్యక్షులు గంగాధర్ బాబు,,జక్కేపల్లి హరి, చిరంజీవి, దేవరాజ్, రవికుమార్, సుధాకర్, అశ్వత,మంజు అనిల్ కుమార్,కన్వీనర్లు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్లు, టౌన్ కమిటీ మెంబర్లు, మాజీ డీలర్లు నూతనంగా ఎన్నుకోబడిన పంచాయతీ అధ్యక్షులు వివిధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణంలో ఘనంగా ముగిసిన ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్



ధర్మవరం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం (సెప్టెంబర్ 17)ను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్‌ను జిల్లా బీజేపీ కార్యదర్శి డోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం తుది పోటీలు ఉత్కంఠభరితంగా జరుగగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపడం వల్ల వారు శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా ఉల్లాసభరితంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని పేర్కొన్నారు. క్రీడలు ఒకరి భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడతాయని, క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ వస్తువులను వినియోగించాలనే సంకల్పాన్ని అందరితో చేయించారు. తుది పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగి క్రీడాకారుల ప్రతిభకు ప్రేక్షకులు ఆకట్టుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ప్రోత్సాహక నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ప్రథమ బహుమతిని డాక్టర్ మదనమోహన్, ఆదినారాయణ సాధించగా, వీరిని మంత్రి ప్రత్యేకంగా సన్మానించారు. ద్వితీయ బహుమతి విజేతలైన విజయ్, గుణలకు రూ.7000 నగదు బహుమతి, మెమెంటోలు, తృతీయ బహుమతి గెలుచుకున్న పురుషోత్తం, చైతులకు రూ.5000 నగదు, మెమెంటోలు, నాలుగవ బహుమతి సాధించిన డోలా రాజారెడ్డి, నరేంద్రలకు రూ.3000 నగదు బహుమతి, మెమెంటోలు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభను అభినందించిన మంత్రి, క్రీడలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించడానికి తాను కట్టుబడి ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.

## కోడి వారి రిసెప్షన్ కి హాజరైన బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్



యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీలో నివాసం ఉంటున్నా కోడి ఆంజనేయులు కుమార్తె వివాహ రిసిప్షన్ వేడుకలు మండల కేంద్రంలోని కోన రోడ్డు నందు గల షాదీ ఖానాలో ఘనంగా జరిగాయి. ఈ రిసెప్షన్ వేడుకలకు కోడి వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ పాల్గొని నూతన వధూవరులైన సంధ్య వెంకటేష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓగేటి శ్రీరాములు, పొంతల కిట్టయ్య, కోడి బాలకృష్ణ, చలపతి, వలిపి రాజు, ఓగేటి రంగా, శ్రీరంగ, వెంకటేష్. మరియు కోడి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

## శ్రీ భవానీ దేవి అలంకరణలో శ్రీ పెద్దమ్మతల్లి



యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ భవాని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజాముననే శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని అలంకరణలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు


## డిజిటల్ బుక్ కరపత్రాలను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో వైయస్సార్సీపి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ కరపత్రాలను వైసిపి నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ సిపి జాయింట్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి, యాడికి మండల వైసీపీ కన్వీనర్ ఎం సంజీవరాయుడు, తలారి శివయ్య,జిల్లా మహిళా అధ్యక్షురాలు టి లక్ష్మీదేవి, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, కమలపాడు రంగా, మోపిరెడ్డి నాగార్జున, రామకృష్ణ, సాంబశివుడు, ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి,లక్ష్మిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వేలూరు జగదీశ్వర్ నాయుడు, హరీష్ రెడ్డి, చౌడయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చండికాదేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి, శ్రీ పార్వతి దేవి



శ్రీ చండీకాదేవి అలంకరణ

యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో మరియు కొండపైన వెలసిన శ్రీ విజయాంబికా పార్వతీదేవి అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ చౌడేశ్వరి దేవి మరియు శ్రీ విజయాంబికా పార్వతీదేవి అమ్మవారు శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చండీ అమ్మవారిలో సర్వ దేవతలు కొలువుతీరి ఉంటారని, చండీమాత అమ్మవారి అనుగ్రహం వలన విద్య, కీర్తి సంపదలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవిని, పార్వతి దేవిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

విప్లవ వీరుడు భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను యాడికి మండల కేంద్రంలో లియో క్లబ్ ఆఫ్ యాడికి మరియు స్థానిక యువతి యువకుల సమక్షంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లియో క్లబ్ సభ్యులు విశ్వనాథ్ మాట్లాడుతూ మనుషులను చంపగలరేమో కానీ వారి ఆశయాలను చంపలేరని చాటి చెప్పిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని ఈక్విలాల్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛను రగిల్చి స్వరాజ్య సాధన పోరాటంలో చివరి శ్వాస వరకు వీరోచితంగా పోరాడి ఉరి కంభం ఎక్కి చిరుప్రాయంలోనే ప్రాణాలను త్రుణప్రాయంగా అర్పించిన యోధుడు అని, ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన జీవితం స్ఫూర్తిగా తీసుకొని యువత ధైర్యంగా అన్ని రంగాల్లో రాణించి నవభారత నిర్మాణంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్, శేఖర్, కార్తీక్, శ్రీనివాస్ ఆచారి,తదితర లియో క్లబ్ సభ్యులు, యువతి యువకులు ఉన్నారు

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



కూడేరు, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003- 2004 బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడేరు లో కలిశారు. ముందుగా వారుకు విద్యాబోధన నేర్పించిన గురువులకు పాదాభివందనం చేశారు. నాటి పాఠశాల హెడ్మాస్టర్ నబి రసూల్, ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ, శ్రీనివాసులు, చలమయ్య నాయుడు, అలివేలమ్మ, శివ శంకర్, రామాంజనేయులు,కు శాలువాలు కప్పి పూల హారాలతో సత్కరించారు. 22 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోట కలుసుకోవడంతో చాల శుభ పరిణామమని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన వృత్తిలో స్థిరపడినట్లు, కుటుంబం, పెళ్లి , పిల్లలు తో చాలా సంతోషకరమైన ఉన్నట్టు వారు తెలియజేసారు. 2003 -2004 సంవత్సరంలో మాతో పాటు చదువుకున్న అరవకూరు గ్రామానికి చెందిన మిత్రుడు శివరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో చాలా బాధాకరమని ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 -04 పూర్వపు విద్యార్థులు. అప్పటి పాఠశాల హెచ్ఎం నబి రసూల్, ఉపాధ్యాయులు, సౌభాగ్యమ్మ శ్రీనివాసులు, చలమయ్య నాయుడు అలివేలమ్మ శివ శంకర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఆత్మకూరు, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వేసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రోజున ఆలయ అర్చకులు భక్తి శ్రద్ధల నడుమ స్వామివారికి అభిషేకాల నిర్వహించిన అనంతరం వివిధ పూజ పుష్పాలతో స్వామివారిని ముస్తాబు చేసి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భక్తులు సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారు పల్లకిలో ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. పిదప ఆలయ సన్నిధిలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాలు మరియు కళ్యాణ మహోత్సవాలను వీక్షించడానికి వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల తాకిడి ఎక్కువ ఉండడం వల్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లను (విద్యుత్, త్రాగునీరు, అన్నదానం,) లాంటి ఏర్పాట్లు ను ఆలయ కార్య నిర్వహణ అధికారి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు

## శ్రీ చండికాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి మాత




యాడికి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని వైశ్య వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం శ్రీ చండీకాదేవి అలంకరణలో శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు గంగవరం, అనుముల, ఇసుకల కుటుంబ సభ్యుల మరియు భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు, మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి త్రిశక్తి రూపినిగా శ్రీ మహా చండీగ ఉద్భవించిందని, శ్రీ మహా చండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లేనని పురాణాలు చెబుతున్నాయి. ఆలయంలో



చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఆలయ కమిటీ వారు బహుమతులు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి నియోజకవర్గ సమస్యలపై పిటిషన్లు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలపై శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పిటిషన్లు అందజేశారు. - నార్పల మండల కేంద్రంలో కొత్తగా బస్టాండ్ ఏర్పాటు చేయవలసిందిగా వినతి చేశారు. - నార్పల, బుక్కరాయసముద్రం మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరారు- శింగనమల మండల కేంద్రంలోని బస్టాండ్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా వినతి చేశారు. - గండికోట %- % పుట్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా దాదాపు 35 వేల ఎకరాలకు సాగునీరు, పుట్లూరు మరియు యల్లనూరు మండలాల పరిధిలోని గ్రామ ప్రజలకు తాగునీరు అందుతుందని తెలిపారు- ఉల్లికల్లు, ఉల్లికంటపల్లి గ్రామాల వరద ముంపు బాధితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ కింద ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ కాలనీ, విజయనగర కాలనీ ప్రజలకు అనంతపురం నగరపాలక సంస్థ తరపున తాగునీటి సరఫరా సౌకర్యం కల్పించవలసిందిగా కోరారు.

బుక్కరాయసముద్రం మండలంలోని పలు కాలనీలలో నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వవలసిందిగా వినతి చేశారు- నియోజకవర్గ పరిధిలో ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణ పరిహారం మంజూరు చేయాలని కోరారు.

## డిజిటల్ బుక్కును ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



ఉరవకొండ, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

ఉరవకొండ వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలను ఆదుకునేందుకే డిజిటల్ బుక్కును ప్రవేశపెట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు . కావున పార్టీ కార్యకర్తలు వాళ్లకు జరిగిన నష్టాన్ని కష్టాన్ని ఈ బుక్కు ద్వారా పార్టీకి క్వి ఆర్ కోడ్ లో మీ సమస్యను అప్లోడ్ చేసి తెలియజేయాలని విశ్వేశ్వర్ రెడ్డి గారు సూచించారు . ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## జిఎస్టీ 2.0 వైద్య పర ప్రయోజనాలపై అవగాహన డి యం హెచ్ ఓ డా ఈ బీ దేవి



అనంతపురం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా వైద్యచికిస్తాలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు మరియు వైద్య పరికరాలు అలాగే అత్యవసర మందులు అందుబాటుధరలో ఉండటానికి 12 శాతం నుండి 5 శాతం కు తగ్గించారు మరియు కొన్నిటిపై పూర్తిగా తాగించడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులుతగ్గ నున్నవని ముఖ్యంగా చిన్నారుల శిశువులకు ఉపయోగించే నాఫ్కిన్లు లైనర్లు,ఫీడింగ్ బాటిల్స్ పై. వ్యక్తిగత ఆరోగ్య బీమా అంశాలు పై కూడా జిఎస్టీ పూర్తిగా మేనహాయింపును ఇచ్చారని , అలాగే క్యాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రతూతమున్న జిఎస్టీ 28 శాతం నుంచి 40 శాతం కు పెంచారని దీనితో పొగాకు వినియోగం తగ్గుతుందని తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు, జిఎస్టీ తగ్గించడం వల్ల ఆరోగ్యమెరుగు కోసం సులువుగా చికిత్సలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి తెలిపారు .

ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారులు మరియు సిబ్బంది ,డాక్టర్స్ ,సూపర్వైజరీ సిబ్బంది , ఏ యన్ యం ఆశ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్య రంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించవలేనని ఆదేశించారు.

## ప్రతి ఒక్కరు ఇంటీ ఇంటా చెట్లు నాటాలి



అనంతపురం, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురములో కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా గారినూటా ముప్పై వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనగ%శీ%ళ్ల రాజేష్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ..

అనంతపురం.(అనంత ప్రభ,)అనంతపురం ఈరోజు అనంతపురం నందు జాషువా గారు సమాజానికి చేసిన కృషి, సాహిత్యానికి అందించిన ప్రేరణ, జాతీయవాద దృక్పథం ఎంతో గొప్పవి. ఆయన రచనలు, ముఖ్యంగా గబ్బిలం వంటి రచనలు సమాజంలో సమానత్వం, న్యాయం కోసం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.అలాగే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వదేశీ వస్తువులు ఉపయోగించాలని పిలుపునివ్వడంతో..

ఇంటింటా స్వదేశీ వస్తువుల్ని ఉపయోగించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్...



పుట్టపర్తి, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన మరసటి రోజు నుండే మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించారు. పోలీసు స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తీసుకురావాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

అందులో భాగంగా ఈరోజు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నేరస్తులు ,

రౌడీషీటర్లకు అన్ని ఎస్డిపిఓ , సర్కిల్ పోలీస్ స్టేషన్లలో అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఊపిరి ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి అంటున్న సర్పంచ్ రంగస్వామి




మడకశిర, సెప్టెంబర్ 28 (అనంత ప్రభ)

సత్య సాయి జిల్లా మడకశిర మండలం బుడవసముద్రం పంచాయతీలో ఈరోజు జరిగినటువంటి కార్యక్రమంలో సర్పంచ్ రంగస్వామి ఆధ్వర్యంలో మేమున్నామంటూ ముందు ముందుకొచ్చిన కార్యకర్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రంగస్వామి సర్పంచ్ సుధాకర్ ఎక్స్ మిల్ట్రీ బాబు పాల్గొని వైసీపీ కార్యకర్తలు మునుముందుకు బలవృతం చేస్తామని కార్యకర్తలు తెలిపారు







## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా
1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్




క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు – ముప్పావు కప్పు
మినప్పప్పు – అర కప్పు, కొత్తిమీర తరుగు – పావు కప్పు
పచ్చిమిర్చి – ఒకటి, ఉప్పు –రుచికి సరిపడా
నీళ్లు – తగినన్ని, నూనె – డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ – పావు కప్పు, ఉల్లిపాయ – ఒకటి

తయారీ ఇలా
1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.
పెరుగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ – ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ – ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహా–యపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్–ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మార–ుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో తొరికే పీల్ – ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ – ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ – ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ – ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని త–యారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ – ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్–ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.


కీరా పీల్ – ఆఫ్ మాస్క్..

వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ – ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్ చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. సన్‌బర్న్, పిగ్మెంటేషన్, టాన్ సమస్యలు దూరం అవుతాయి.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు అప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com